ప్రజాస్వరం
PRAJASWARAM తెలుగు దినపత్రిక
Bullet Edition
శుక్రవారం 9 నవంబరు 2024 www.prajaaswaramdaily.com 4 pm

# సీఎం పాదయాత్ర

సంగెం, భీమలింగం ధర్మరెడ్డి పల్లి కెనాల్ నుంచి నాగిరెడ్డిపల్లి వరకు కొనసాగుతున్న యాత్ర
తొలుత భీమలింగంకు పూజలు చేసిన రేవంత్ రెడ్డి
మూసీలో నీటి కాలుష్యాన్ని పరిశీలించిన సీఎం
సాయంత్రం నాగిరెడ్డిపల్లిలో ప్రసంగించనున్న ముఖ్యమంత్రి



హైదరాబాద్, ప్రజాస్వరం : సీఎం రేవంత్ రెడ్డి మూసీ పునరుజ్జీవ సంకల్ప యాత్ర కొనసాగుతోంది. సంగెం-భీమలింగం-ధర్మారెడ్డిపల్లి కెనాల్ నుంచి నాగిరెడ్డిపల్లి వరకు యాత్ర సాగనుంది. సాయంత్రం నాగిరెడ్డిపల్లిలో సీఎం రేవంత్ ప్రసంగించనున్నారు. తొలుత భీమలింగంకు కు చేరుకుని భీమలింగానికి పూజలు చేశారు. అనంతరం ధర్మరెడ్డి పల్లి కెనాల్ ను బోట్ లో వెళ్లి మూసీని పరిశీలించారు. ఆయన వెంట మంత్రులు, పలువురు అధికారులు, రైతులు, నాయకులు, ప్రజలు, కార్యకర్తలు ఉన్నారు.

# యాదాద్రి కాదు.. యాదగిరిగుట్ట

అన్ని రికార్డుల్లో ఈ పేరే ఉండాలి
సీఎం ఆదేశాలు
టీటీడీ తరహాలో యాద్రాద్రి పాలక మండలి బోర్డుకు కృషి
గోసంరక్షణకు ప్రత్యేక పాలసీ



యాదాద్రి, ప్రజాస్వరం: తరహాలో యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డును అభివృద్ది చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. యాదాద్రి పర్యటన నిమిత్తం ఇక్కడికి వచ్చారు. అనంతరం యాదగిరిగుట్ట ఆలయ అధికారులతో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. స్వర్ణ తాపడ పనుల పురోగతి, ఆలయ అభివృద్ది, పెండింగ్ పనులపై చర్చ నిర్వహించారు. టీటీడీ తరహాలో యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డును అభివృద్ధి చేస్తామన్నారు. గోశాలలో గోసంరక్షణకు ప్రత్యేక పాలసీని రూపొందిస్తామన్నారు. యాదాద్రికి బదులుగా.. యాదగిరిగుట్టగా వ్యవహారంలోకి తీసుకురావాలన్నారు.. అన్ని రికార్డుల్లో యాదగిరిగుట్టగా పేరు మార్పు చేయాలని సీఎం రేవంత్ ఆదేశాలు చేశారు.


# కార్ల రేసింగ్‌తో ప్రయోజనం ఏంటీ?

తప్పు చేసినట్టు తేలితే ఎవరికైనా శిక్ష తప్పదు
అది కేసీఆర్, కేటీఆర్, హరీష్, కవిత ఎవరైనా సరే..
మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



హైదరాబాద్, ప్రజాస్వరం : గత ప్రభుత్వంలో తప్పు చేసిన ఏ నాయకుడైనా శిక్ష అనుభవించక తప్పదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.. .. తప్పులు చేసి నవారిపై చట్ట ప్రకారం చర్యలుంటాయన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్, కవిత ఎవరైనా సరే తప్పు చేసినట్టు తేలితే శిక్ష తప్పదని హెచ్చరించారు. తప్పులు చేసినవారు భుజాలు తడుముకుంటున్నారన్నారు. కేటీఆర్ పాదయాత్రను స్వాగతిస్తామని అన్నారు. కార్ల రేసింగ్‌తో తెలంగాణకు వచ్చిన ప్రయోజనం ఏంటి అని మంత్రి పొంగులేటి ప్రశ్నించారు.

# రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలి



ఆయన తాత, ముత్తాత బీసీలకు అన్యాయం చేశారు
42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి
బిహార్లో కులగణన చేపట్టిన ఘనత ఎన్డీయే కూటమిదే
43 శాతం రిజర్వేషన్లు అమలు : బీజేపీ నేత లక్ష్మణ్

హైదరాబాద్, ప్రజాస్వరం : రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఈరోజు ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణలో కులగణన ఒక రాజకీయ స్టంట్ అని దుయ్యబట్టారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ నిలుపుకోవాలని అన్నారు.
రాహుల్ తాత ముత్తాతలు బీసీలకు అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాహుల్‌గాంధీ దేశానికి క్షమాపణ చెప్పాలని అన్నారు. బిహార్‌లో కులగణన చేసిన ఘనత ఎన్డీయే కూటమిదిని గుర్తుచేశారు. బిహార్‌లో బీసీలకు 43 శాతం రిజర్వేషన్లు అమలు చేశామని వెల్లడించారు. బీసీల పట్ల రేవంత్‌కు చిత్తశుద్ధి లేదని లక్ష్మణ్ మండిపడ్డారు.

# టాయిలెట్స్ నిర్వహణ ఇలాగేనా?


కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అసంతృప్తి
గ్రేటర్ పరిధిలో 2,251 టాయిలెట్స్ శుభ్రత, నిర్వహణపై దృష్టి పెట్టాలి
అధికారులకు ఆదేశం



**హైదరాబాద్, ప్రజాస్వరం:** పరిధిలో స్వచ్ఛ భారత్‌లో భాగంగా టాయిలెట్ల మెయింటెన్స్‌పై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. కనీసం సౌకర్యాలు కల్పించకపోవడం దారుణం అన్నారు. స్వచ్ఛభారత్‌కు కేంద్రంతో పాటు రాష్ట్ర వాటా ఇవ్వాల్సి ఉంటుందని వెల్లడించారు. గ్రేటర్ పరిధిలోని 2,251 టాయిలెట్స్ శుభ్రత, నిర్వహణపై దృష్టి పెట్టాలని అధికారులకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆదేశించారు.

# వేణుస్వామి 14న విచారణకు రండి

నోటీసులు ఇచ్చిన మహిళా కమిషన్



**హైదరాబాద్, ప్రజాస్వరం:** జ్యోతిష్యుడు వేణుస్వామికి మహిళా కమిషన్ రెండోసారి నోటీసులు ఇచ్చింది. ఈ నెల 14న విచారణకు రావాలంటూ కోర్టు ఆదేశాలు ఇచ్చింది. గతంలో మొదటి నోటీసుకు హాజరుకాకుండా ఆయన కోర్టును ఆశ్రయించారు. ఇప్పుడు స్టే ఎత్తివేస్తూ వేణుస్వామిపై వారంలోపు చర్యలు తీసుకోవాలని కోర్టు ఆదేశించింది. నాగ చైతన్య, శోభితల వైవాహిక జీవితం మీద కామెంట్స్ చేయడమే కారణమని తెలిసంది. గతంలో ఇదే విషయంలో నోటీసులు పంపగా వేణు స్వామి విచారణకు హాజరు కాలేదు. అంతేకాదు హైకోర్టును ఆశ్రయించి స్టేను తెచ్చుకున్నాడు.

# బెంగళూరులో రెండో రోజుకు హైడ్రా పర్యటన

బెంగళూరు, ప్రజాస్వరం : కర్ణాటక బెంగళూరులో హైడ్రా బృందం పర్యటన ఈరోజు రెండు రోజుకు చేరుకుంది.దొడ్డతోగూరు చెరువును సందర్శించారు. మురుగు నీటిని నాలుగైదు దశల్లో ప్రకృతి సహజ సిద్దంగా శుద్ధి చేసి మైన్ చెరువులోకి పంపిస్తున్న తీరును హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ బృందానికి లేక్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా పేరుగాంచిన ఆనంద్ మల్లీ గవాడ్ తెలిపారు. చెరువులను సహజ సిద్దంగా వివిధ దశల్లో అభివృద్ధి చేయడం ఎలా అంశంపై హైడ్రా అధికారులు అధ్యయనం చేస్తున్నారు. హైదరాబాద్ లో చెరువుల పరిరక్షణ, పునరుద్ధరణ కార్యక్రమంలో భాగంగా కర్ణాటకలో చెరువుల పరిరక్షణ తీరును అధికారులు పరిశీలిస్తున్నారు.



# ఎమ్మెల్యేకు వినోద్‌కు భారీ భద్రత

18 మందితో కూడిన స్పెషల్ టీం ఏర్పాటు
ఎమ్మెల్యే, అనుచరులు భూకబ్జాలకు పాల్పడుతున్నారన్న ఆరోపణ



బెల్లంపల్లి, ప్రజాస్వరం: మావోయిస్టుల నుంచి హెచ్చరికల నేపథ్యంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కు ప్రభుత్వం భారీ భద్రత కల్పించింది. తన క్యాంపు కార్యాలయం వద్ద జలను క్యాంపు కార్యాలయం ప్రవేశద్వారం కలిసేందుకు వచ్చే ప్రజలను పూర్తిస్థాయిలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. బెల్లంపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యేతో పాటు ఆయన అనుచరులు భూకబ్జాలతో పాటు రౌడీయిజానికి పాల్పడుతున్నారన్న ఆరోపణలతో మావోయిస్టులు లేఖ విడుదల చేశారు. రెండు రోజుల నుంచి ఎమ్మెల్యే వినోద్ కు 18 మందితో కూడిన స్పెషల్ సెక్యూరిటీ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇద్దరు ఎస్ఐలు, ఆరుగురు స్పెషల్ పార్టీ పోలీసు సిబ్బంది, ఇద్దరు బాంబు డిస్పోజల్ సిబ్బంది, ఆరు గురు గన్మెన్లు, ఇద్దరు క్యాంపు గార్డులతో పాటు బయటకు వెళ్లే సమయంలో స్థానిక సీఐ, ఎస్సై స్థాయి అధికారులను రక్షణ కేటాయించింది. ఎమ్మెల్యే పర్యటనలో బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ నిత్యం ఆయనతోనే ఉంటూ బందోబస్తును పర్యవేక్షిస్తున్నారు.